# కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉంది..

**కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత నాయకులు సమన్వయంతో పనిచేయాలి**

**మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 8,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని,నాయకులు,కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని,నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాతోపాటు నాయకులు అందుబాటులో వుంటారని అన్నారు.కార్యకర్తలకు అందుబాటులో వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జెడ్పి చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,ఎంపీపీ కృష్ణా నాయక్,మీడియా కన్వీనర్నందిమల్ల, అశోక్,శ్యామ్, కౌన్సిలర్స్,బండారు,కృష్ణ,పాకనాటి,కృష్ణ,కంచె,రవి,నాగన్న యాదవ్,సమధ్,నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి,చెన్నరాములు,గంధం,పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,అస్లాం,ఆరిఫ్,నందిమల్ల,రమేష్,చిట్యాల రాము,ఎం.డి.గౌడ్,గంధం.విజయ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో సమావేశమైన మాజి మంత్రి నిరంజన్ రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగుళాంబ గద్వాల /నారాయణపేట



**మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పిస్తామని చెప్పిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తొలిహామీ అమలుకు శ్రీకారం చుట్టారు. సీఎంగా ఎనుమల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే ప్రజాదర్బార్ ప్రారంభించి పాలనలో సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి మహిళలకు మరో హామీని నెరవేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ జీవో జారీ చేశారు. సోనియా గాంధీ జన్మదినం (డిసెంబర్ 9) సందర్భంగా నేటి నుంచి జీవో అమల్లోకి రానున్నది. ఈమేరకు ఆర్టీసీ ఎండీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.**

*మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

- తొలి గ్యారంటీ అమల్లోకి..
- నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ
- మహిళలకు ఉచిత ప్రయాణం..
- ఇక మీదట ఆధార్ కార్డే వాళ్ల టికెట్
- తెలంగాణ మొత్తం ఎక్కడి నుంచి ఎక్కడికైనా..
- విద్యార్థినులకు,మహిళలకు అవకాశం
- అధికారికంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి
- హర్షం వ్యక్త చేస్తున్న మహిళాలోకం..

# 6 గ్యారంటీల్లో.. మొదటడుగు..!

కాంగ్రెస్ వేసిపె స్టోలో ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టింది. అందులో మహాలక్ష్మి పేరుతో తీసుకొచ్చిన గ్యారంటీలో మహిళలకు ప్రతి నెలా రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500కే, దాంతో పాటు మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచితప్రయాణ అవకాశం కూడా ఉన్నది.ఇందులో ముందుగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనే హామీ నెరవేరనున్నది. మహిళలకుపెద్దపీట వేస్తూ మహిళా సంక్షేమంపై కాంగ్రెస్ దృష్టి సారించిందని చెప్పవచ్చు. ఇందులో భాగంగానే పల్లెవెలుగు సర్వీసు లతోపాటు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్నది. మహిళలు, యువతులు, విద్యార్థినులు కేవలం తమ ఆధార్‌కార్డును చూయిస్తూ ప్రయాణించే అవకాశం పొందవచ్చని ఆర్టీసీ ఎండీ సూచించారు. ఈమేరకు జీవో ఎంఎస్ నెంబర్; 47ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆర్టీసీ ఎండీతో సమీక్ష నిర్వహించి సాధ్యాసాధ్యలపై చర్చించారు.అయితే ఈ హామీ అమలుతో ఏర్పడే భారీ మొత్తాన్ని ఆర్టీసీ ప్రభుత్వం రీ యింబర్స్‌మెంట్ చేయనున్నట్లు తెలుస్తున్నది. అయితే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీపై రోజుకు సుమారు రూ.4కోట్ల వరకు భారం పడనున్నది. ఏటా రూ.1500కోట్ల నుంచి రూ. 2వేలకోట్ల వరకు భారం పడనున్నదని ఈ మొత్తం ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేయనున్నది.

**మహిళా ప్రయాణికుల చార్జీ మొత్తాన్ని ఆర్టీసీ ప్రభుత్వమే భరించనున్నది.**

తెలంగాణ రాష్ట్రం మొత్తం ఎక్స్‌ప్రెస్ సర్వీసులతోపాటు పల్లె వెలుగులో కూడా ప్రయాణించేందుకు సర్కారు మహిళలకు అవకాశం కల్పించనుండంతో మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది. గతంతో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని గ్యాస్ సిలిండర్ రూ.500కే అందజేయడంతోపాటు మహిళలకు నెలకు రూ.2500 అందజేసేందుకు నిర్ణయం తీసుకోవడం, మహాలక్ష్మీ పేరుతో మహిళలకు ప్రభుత్వం మంచి చేస్తుందంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే కేవలం తమ ఆధార్ కార్డు చూయించి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం కల్పించడంతో తమ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఇకపై తమ చేతిలో ఒక్క రూపాయి లేకున్నా కూడా దర్జాగా ప్రయాణం సాగించవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..



**ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో తప్పక అమ లు చేస్తాం. గత ప్రభుత్వం లాగా మాట ఇచ్చి తప్పే రకం కాదు. అసలైన ప్రజాస్వామ్య పాలన ఇప్పుడే మొదలైంది. మా సీఎం రేవంత్‌రెడ్డి తొలి రోజే ప్రజాదర్బార్ ప్రారంభించి చరిత్రలో ఓ మైలురాయిలా నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించడం చాలా గొప్ప సందర్భం. అన్ని వర్గాలకు, సామాన్యులకు పాలన చేరువ చేస్తాం. అవినీతి రహిత పాలన అందిస్తాం. గ్యారంటీలను తప్పక అమలు చేసే బాధ్యత మాది.**

*- యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్*

### చెప్పిన మాట ప్రకారమే..



**రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక చెప్పిన మాట ప్రకారమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించారు. చాలా సంతోషంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదు. కనీసం 50శాతం కూడా ఉచితం కల్పించలేదు. ఇది మాకు చాలా ఉపయోగకరం. రేవంత్ రెడ్డి మాట తప్పడు మాకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా బతుకులు బాగు పడ్తాయన్న నమ్మకం కలిగింది. చేతిలో ఒక్క రూపాయి లేకున్నా దర్జాగా ప్రయాణిస్తాం.**

*- బి లావణ్య, గంగాపురం*

### మహిళలకు మంచి రోజులు వచ్చాయి..



**మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నది. ముఖ్యంగా రూ.500కే సిలిండర్, నెలకు రూ.2500 తోపాటు నేటి నుంచి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం చాలా ఆనందంగా ఉన్నది. రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణించే అవకాశం రావడం చాలా గొప్ప విషయం. సీఎం రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తొలి గ్యారంటీ కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం మహిళాలోకమే సంతోషించదగ్గ విషయం. ఒక్కొక్కటిగా అన్ని హామీలు అమలు చేస్తారని నమ్మకం కలిగింది.**

*- బైరంపల్లి నవ్య, బైరంపల్లి*

### కాంగ్రెస్‌తోనే మహిళల సంక్షేమం..



**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళా సంక్షేమం సాధ్యమవుతుంది. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు,మహిళలకు సమన్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తుంది. మహిళలకు చాలా మంచి పథకాలు ఉన్నాయి. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తొలిసారి మహిళలకు రాష్ట్రం మొత్తం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం చాలా శుభసందర్భం.**

*- సి లక్ష్మమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, జడ్చర్ల*

# ఆర్ఎంపీ వైద్య భూతం...!

- **హైడోస్‌తో వైద్య హంగామా... - కమిషనర్ల కక్కుర్తితో రెఫర్...**
- **అనుమతులు లేని దవాఖానా సీజ్**

**అచ్చంపేట,డిసెంబర్ 08 ప్రభాత వార్త:** ఎన్నో వైద్య ఆరోగ్య సమస్యలతో,ఎన్నో రోగాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమకు వచ్చిన రోగాలను నయం చేసుకోవాలని ఆసుపత్రి చుట్టు తిరుగుతూ ఆరోగ్యవంతులుగా కావాలని లక్షలను ఖర్చు చేస్తున్నారు. ఇదే అదునుగా వైద్యులు అంది నకాడికి దోచుకునేందుకు వచ్చిన రోగానికంటే ఎక్కువగా ప్రజలను నమ్మించే విధంగా రోగాలు ఉన్నాయని,పరీక్షలు చేయించాలని నమ్మబలుకుతూ ఖాజాను నింపుకోవడానికి కాలు చాపుతున్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న వైద్యులు తాము డాక్టర్ పట్టా సాధించకపోయిన పట్టా సాధించిన వైద్యుడి దగ్గర శిక్షణ తీసుకొని మాములూ రోగాలకు నయమయ్యే మందులు, ఇంజెక్షన్లు తెలుసుకొని డాక్టర్‌గా అవతారమెత్తి పట్టా పొందిన వైద్యుడి పేరుపై అనుమతుల తీసుకొని ఆర్ఎంపీగా కొనసాగుతూ తమ ఇష్టరాజ్యంగా వైద్య సేవలు అందిస్తూ ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నారు. ఇందంతా ఎక్కడో కాదు...అచ్చంపేట పట్టణంలో చోటుచేసుకున్న వైనం. వివరాల్లోకి వెళితే... అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని లింగాల చౌరస్తాలో ఓ ప్రైవేటు ఆసుపత్రిపై జిల్లా చిన్నపిల్లల వైద్యాధికారి శుక్రవారం డాక్టర్ రవికుమార్ ఆసుపత్రిని సందర్శించి అనుమతులు లేకపోవడంతో ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో కొనసాగుతున్న చరితసాయి ఆసుపత్రి కేవీబీ డాక్టర్ అప్పరావు పేరిట 2021 డిసెంబర్ 21 వరకు అనుమతులు పొంది తదుపరి ఆసుపత్రి కొనసాగించేందుకు రెన్యూవల్ చేసుకోకుండా అక్రమంగా ఆసుపత్రిని నడిపిస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని ఆసుపత్రిని సందర్శించి పరిశీలించి సీజ్ చేశామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులులేకుండా ఎవరైన ప్రాక్టీస్ కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకొని నిబంధనలకు అనుగుణంగా అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకొని సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించి వైద్యులు చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆయన హెచ్చరించారు. చరిత ఆసుపత్రిని నడిపిస్తున్న వైద్యులు తమ దగ్గరికి వైద్య పరీక్షల కోసం వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రోగం తగ్గేందుకు హెవి డోస్ మందులను ఉపయోగిస్తూ కొంచెం సిరియస్‌గా ఉన్న పరిస్థితి విషమించిందని హైదరాబాద్‌లోని ఓ బడా ఆసుపత్రికి ఏజెంటుగా వ్యవహరించి అక్కడికి రెఫర్ చేసి ఆసుపత్రి యజమాన్యం అందించే కమిషన్లకు కక్కుర్తి పడి అచ్చంపేట ప్రజలతో చెలగాటమాడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడాల్సింది పోయి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ జలగాల్లా రక్తం పీలుస్తూ ప్రజల డబ్బులను కాజేస్తూ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారే తప్ప నాణ్యమైన వైద్యాన్ని అందిం చకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి అశోక్ ప్రసాద్, ఎడ్యూకేటర్ శ్రీనివాసులు, హెడ్ నర్సు మాణికమ్మ, డీఈఓ పాష, సిబ్బంది తదితరులు ఉన్నారు.



చరిత సాయి ఆసుపత్రిని సీజ్ చేస్తున్న దృశ్యం

# ప్రజలు ఓట్లు వేయకపోతే కక్ష సాధింపు చర్యలా...?

**ప్రజాధనాన్ని లూటీ చేసిన మాజి మంత్రి నిరంజన్ రెడ్డి**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పోలీసుల భద్రత ఏది ?**

**మాజీ మంత్రి అవినీతి,అక్రమాలపై విచారణ చేసి ప్రజాధనాన్ని కాపాడాలి**

**నిరంజన్ రెడ్డి పై ధ్వజమెత్తిన రాచాల**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 8,ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేయలేదన్న కారణంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల కోసం వేసిన షెడ్లను,పర్నిచర్లను తీసుకపోయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని కాంగ్రెస్ నేత రాచాల యుగందర్ గౌడ్ మండిపడ్డారు.శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి ఆర్,బి ఎ ఈ సమక్షంలో రాచాల పరిశీలించారు.ఈ సందర్బంగా రాచాల మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్,రేకుల షెడ్డులను తీసుకెళ్లుతున్నారని ప్రజల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఆర్,బి ఏ ఈ సమక్షంలో పరిశీలించడడం జరిగిందని తెలిపారు.సామాన్య ప్రజల కోసం వేసిన రేకుల షెడ్డులను మాజి మంత్రి నిరంజన్ రెడ్డి కనికరం లేకుండా తీసుకెళ్లారని,నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయకపోతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్, రేకుల షెడ్డులు,ఏసిలు తీసుకుపోతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భద్రత ఏదని మండిపడ్డారు.ఏ అధికారికి సమాచారం ఇచ్చి క్యాంపు కార్యాలయంలో వస్తువులు తీసుకెళ్ళాడో సంబంధిత అధికారులు తెలపాలని రాచాల డిమాండ్ చేశారు.ప్రజల సొమ్మును తీసుకుపోతుంటే అపాల్సిన పోలీసులే బిఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరించారని,ఇప్పటికైనా పోలీసులు కళ్లు తెరిచి ప్రజలకు,ప్రజా ధనానికి భద్రత కల్పించాలని,బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్న విషయం గ్రహించాలని కోరారు.ప్రజా ధనాన్ని లూటి చేసిన మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి పై వెంటనే చోరీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పైకి మాత్రం నీతులు చెప్తూ లోపల మాత్రం ఇలాంటి చిల్లర పనులు చేయడం ఆయనకే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు.ఎలాంటి ప్రొసీడింగ్స్ లేకుండా చెరువుల మరమ్మతులు,ఇతర పనులు చేసి ఎక్కువ బిల్లుఉ చేసుకుని ప్రజా ధనాన్ని దోచుకున్న విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసునని,ఆయన అవినీతి పై అన్నారు.అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి పై విచారణ చేసి,బాధ్యులు ఎంతటి వారైనా సరే వారిని జైలుకు పంపించాలని జిల్లా ఎస్పీని రాచాల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎపార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్,కౌన్సిలర్లు సత్యం సాగర్,బ్రహ్మచారి,వెంకటేష్,సతీష్,శివ యాదవ్,శ్రీధర్ గౌడ్,రాము ఇతర నాయకులు పాల్గొన్నారు.



వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొలగించిన రేకుల షెడ్డును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలిస్తున్న రాచాల

# షీటీమ్స్‌తో మహిళలు, బాలికలు, విద్యార్థినులకు భరోసా..!

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 08 ప్రభాతవార్త :** జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న షీటీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,పాఠశాలలో తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కెజిబివి స్కూళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్/ఈవిటీజింగ్ /పోక్సో/షీటీమ్స్/యాంటి హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ గురించి తెలియజేస్తూ ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీ టీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్‌గురించి తెలియజేస్తూ ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను జిల్లాలో బస్‌లలో, బస్టాండ్‌లలో,సినిమా హాల్లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్‌కు ఫిర్యాదు చేయదలచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలని, తమ ఫోన్‌తో పోస్టర్‌పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ - మిగతా3లో..



# జోగులాంబ గద్వాలకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ**

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేది నాడు ఉదయం 6.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు పరుస్తూ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల బస్టాండు నందు రాష్ట్ర పౌర సరఫర శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యతో కలిసి మహిళలకు ఉచిత బస్సు సర్వీసుకు శ్రీకారం చేస్తూ ప్రారంభించడానికి విచ్చేస్తున్నారు. మంత్రిని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.



# పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా..

**ప్రజా దీవెనతోనే ఎమ్మెల్యేగా గెలిచా..అవినీతి అరాచక పాలనను తరిమికొట్టారు**

**కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన.. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి వెల్లడి**

**చిన్నచింతకుంట, డిసెంబరు 08 ప్రభాతవార్త :** పాలకుడిగా కాకుండా నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం లోని దమగ్నాపూర్‌లో తన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా గెలుపుకు అహర్నిశలు కష్టించి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన అందించిన కెసిఆర్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలపై తొలి సంతకం చేశారన్నారు. సోనియాగాంధి పుట్టినరోజు నాడు 6 గ్యారంటీలలో రెండు గ్యారంటీలైన ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగతా నాలుగు పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన తెలిపారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను నిజమైన లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలను మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. నియోజకవర్గంలో చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణంలో అవినీతి జరిగినట్లు తెలిసిందని ఈ అవినీతిపై సంబంధిత అధికారులతో - మిగతా3లో..





## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర,డిసెంబరు 08 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు.పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈసేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలితా సహస్రనామ పారాయణంకార్యక్రమాన్ని కూడ నిర్వహించారు.పంచామతాలతో అమ్మ వారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్యాకన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, స్థానికఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ఘన స్వాగతం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

**దేవరకద్ర,డిసెంబరు 8 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి(జియంఆర్)కు శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గం ముఖ ద్వారమైన చౌదర్‌పల్లి సమీపంలోని మన్యంకొండ మైసమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారి వచ్చినందుకు ఎమ్మెల్యేకు వారు స్వాగతం పలికి ఈ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యేకు నాయకులు,కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పూలబొకేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల నాయకులు హన్మంత్‌రెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,కుర్మయ్య,సరోజ,తదితర నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.3200 ధర పలికిన ధాన్యం

**దేవరకద్ర,డిసెంబరు8 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శుక్రవారం రైతులు 221 క్వింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాలుకు రూ.3200 ధర పలికింది. అతి తక్కువగా రూ.2911 ధర పలికింది.అలాగే రైతులు 11 కింటాళ్ళ ప్యాడిహంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాలుకు రూ.2011ధర పలికింది.అలాగే అతి తక్కువగా 1981 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## కడప చంద్రయ్య మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ సంతాపం



**భూత్పూర్,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పదో వార్డుకు చెందిన కడప చంద్రయ్య(80) ఆనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందగా,విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులు మృతుని ఇంటికి చేరుకుని చంద్రయ్య మృతదేహం వద్ద శ్రద్దాంజలి ఘటించి నివాళులర్పించారు.మృతుని కుటుంబానికి తమ తీవ్ర సంతాపం తెలిపారు. శ్రద్దాంజలి ఘటించినవారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ సదానంద్‌గౌడ్,గడ్డం రాములు, మేకల సత్యనారాయణ,వడ్ల బ్రహ్మయ్య,మాల వెంకటేష్ ఉన్నారు. మృతి చెందిన కడప చంద్రయ్యకు బీజేపికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు లిక్కి హరినాథ్‌గౌడ్,చీపుర్ల భీంసేన్,ప్రవీణ్,నర్సింహులు,నర్సింహ తదతరులు నివాళులర్పించి తమ సంతాపం తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్8,ప్రభాతవార్త:** గత 15 రోజుల క్రితం పన్నుల జనార్దన్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు.ఇట్టి విషయాన్ని మాజి ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి కుటుంబసభ్యులు తీసుకెళ్ళి ఏదైనా ఆర్థిక సహాయం చేయమని కోరారు.స్పందించిన రావుల ఖర్చుల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల,అశోక్,మెకానిక్ శ్రీను,నాయిబ్రహ్మనా సంఘం అధ్యక్షుడు మోహన్, సంపత్, వెంకటస్వామి,చిరంజీవి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

**పానగల్,డిసెంబర్8,ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు.శుక్రవారం అన్నారం గ్రామంలో (ఫ్రైడే డ్రైడే)లో భాగంగా వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు సందర్శించి పారి శుద్ధ్యం, వ్యక్తిగత పరిశ్రుభత పై అవగాహన కల్పించారు.అలాగే టీబీ అనుమానితుల నుండి రెండు వారాలకు మించి దగ్గు,రాత్రి వేళల్లో జ్వరం, చెమటలు పట్టడం,స్వల్ప కాలంలో బరువు తగ్గనవారి నుండి తెమడను వ్యాదినార్ధరణ నిమిత్తం సేకరించరు.ఈ కార్యక్రమంలో లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్యసూపర్ వైజర్‌సంతోషమ్మ,హెల్త్ అసిస్టెంట్స్ రాంచందర్,రేవతమ్మ,ఆశకార్యకర్తలుభాగ్యలక్ష్మి,సువర్ణగ్రామపెద్దలు పాల్గొన్నారు.



# అండగా ఉంటా..అధైర్యపడొద్దు

### - మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



**భూత్పూర్,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** అధికారం రాలేదని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దని,అందరికి అండగా ఉంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తమ పార్టీ నాయకులు,కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.తెలంగాణ ప్రజలు రెండు సార్లు తమపై తమ పార్టీపై భరోసా ఉంచి అధికారం కట్టబెట్టారని,ఈ పదేళ్ల కాలంలో ఎంతో గణనీయమైన అభివృద్ధిని సాధించగలిగామని,ఈ సారి అధికారం కట్టబెట్టి ఉండి ఉంటే పెండింగ్ పనులు పూర్తి చేసేవాళ్లమని అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఓటర్లు మార్పును కోరుకుని,కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను నమ్మి వారికి ఓటేసి వారికి అధికారమిచ్చారని అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలే దేవుళ్లని, ఓటర్ల రూపం లో న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తూ తమకు ఇష్టమైన వారికి తమ అమూల్య ఓటు ద్వారా తీర్పును వెలువరిస్తారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల తీర్పును తాము శిరసావహిస్తామని చెప్పారు.పార్టీ రాలేదని ఎవరూ అధైర్యపడకుండా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గమనించాలని కోరారు.తనపై నమ్మకముంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సర్వదా కృతజ్ఞతతో ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఆల ప్రకటించారు.

## నూతన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు అభినందనల వెల్లువ

**భూత్పూర్,డిసెంబర్8,ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆలపై 13వందలకు పైగా ఓట్లు సాధించి అనూహ్య రీతిలో అఖండ విజయం సాధించి ఎమ్మెల్యేగా తొలిసారిగా తన నియోజకవర్గంలోని తన సొంత గ్రామం దమగాప్రూర్‌కు గురువారం రాగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు,గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తండోపతండాలు వస్తూ నూతన ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ను పూలమాలలతో ముంచెత్తుతూ,శుభాకాంక్షలు తెల్పుతూ తన ఆనందం వ్యక్తం చేశారు. అభిమానులు,నాయకులు,కార్యకర్తల అభినందనలు వెల్లువలా సాగింది. భూత్పూర్‌కు చెందిన పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనువానులు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తదితరులు వెళ్లి నూతన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



నూతన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు శుభాకాంక్షలు తెల్పుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని విజయతీరాలకు తీసుకెళ్దాం

### ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు8 ప్రభాతవార్త:** మక్తల్ అసెంబ్లీ కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయం దగ్గర నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని దిశా నిర్దేశం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు,సాధారణఎన్నికల్లో నియోజకవర్గంలో బిజెపి పార్టీని అఖండ పార్టీని అఖండ విజయంతో గెలిపించాలని తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, మొన్న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య తెలియజేశారు. కార్యక్రమంలో మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కరనేస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరునాగప్ప, జిల్లాకిసాన్‌మోర్చా అధ్యక్షులు దేవరింటి నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని మల్లికార్జున్, వైస్ ఛైర్‌పర్సన్ అచల రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి బలరాంరెడ్డి, ఎంపిపి శ్యామలమ్మ, కౌన్సిలర్ అర్చన గోపాల్‌రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రవిందర్‌రెడ్డి, మక్తల్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి బలరాంరెడ్డి, ఎంపిపి శ్యామలమ్మ,కౌన్సిలర్ అర్చన గోపాల్‌రెడ్డి,రాష్ట్ర సీనియర్‌నాయకులు రవిందర్‌రెడ్డి, మక్తల్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కనకరాజు, రాష్ట్ర నాయకులు మీర్వరాజు, నర్వ మండల అధ్యక్షులు ఎం. రవిందర్‌రెడ్డి, కృష్ణ మండల అధ్యక్షులు ఖాన్‌దొడ్డి, శ్రీను, మాగనూరు మండల అధ్యక్షులు నారాయణ, అమరచింత మండల అధ్యక్షులు క్యామ భాస్కర్,ఆత్మకూర్ ఫ్లోర్ లీడర్ అశ్విన్‌కుమార్, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలందర్‌రెడ్డి

## సామాజిక దాతలు ముందుకు రావాలి

**బిజినేపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులు అని బాలలు మంచి విద్యను అభ్యసించాలంటే సామాజిక దాతలు ముందుకు రావాలని పిట్టల రామ్‌ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించారు. స్వర్గీయ పిట్టల చంద్రమౌళి, పిట్టల సాయి ప్రకాష్ (రిటైర్డ్‌ఆర్మీ) జ్ఞాపకార్థం వారి కుమారులైన, పిట్టల సురేష్, పిట్టల రామ్‌ప్రకాష్, పిట్టల చరణ్‌లు, పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు తెలుగు,ఇంగ్లీష్, హిందీ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాలలో ఉన్న గ్రంథాలయానికి పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రాములునాయక్ మాట్లాడుతూ మంచిమనసుతో పేదవిద్యార్థులకు సహాయం అందించాలనే సంకల్పం చాలా గొప్పదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకుదాతలు అందిస్తున్నసహకరాలకు కృతజ్ఞతలు అని తెలిపారు.కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులతో పాటువిద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే జీఎంఆర్‌కు మున్సిపల్ ఉద్యోగి వినతి

**కొత్తకోట,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీలో ఇదివరకు కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కురుమూర్తిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కో ఆప్షన్ మిషేక్ ద్వారా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వివరిస్తూ గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త విధుల్లో ఆటంకాలను సృష్టిస్తూ పని ఒత్తిడి పెంచి ఇబ్బందులకు గురి చేశాడని చెప్పారు.నేను చేసే పని కాకుండా నా ద్వారా అనేక పనులు చేయంచి భయభ్రాంతులకు గురి చేశాడని ఎమ్మెల్యేకు వివరించారు.పని ఉత్తిడి వల్ల నాకు ఆరోగ్యం బాలేకపోవడంతో కొన్ని దినాలు డ్యూటీకి వెళ్లలేదని చెప్పుకొచ్చారు.ఈ తర్వాత మళ్ళీ వెళ్లి మున్సిపల్ చైర్ పర్సన్‌ను కలిస్తే ఇప్పుడు పెట్టుకుంటా రేవు పెట్టుకుంటా అంటూ 2,3 నెలల ఉండి కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి ఎమ్మెల్యే స్పం దిస్తూ తప్పకుండా దీనిని పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తానని హామీఇచ్చారు.ముందుగాదేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మాం నించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లతీఫ్,బోయజ్,చర్లసల్లి సర్పంచ్ శేఖర్‌రెడ్డి,మాజీఎంపీటీసీ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి,ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**కల్వకుర్తి, డిసెంబర్ 08 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లాపూర్ శాసనసభ్యులు గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలను వారి వారి నివాసాల్లో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, జంగారెడ్డిపల్లి సర్పంచ్ లింగారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



మంత్రి కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## భక్తి శ్రద్ధల మధ్య అయ్యప్ప ఊరేగింపు





అయ్యప్ప ఆభరణాలతో పాటు కలశ ఊరేగింపులో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

**బిజినేపల్లి, డిసెంబరు8 ప్రభాతవార్త:** హరిహర సుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపుతో మండల కేంద్రం శుక్రవారం భక్తి భావం తో ఓలలాడింది. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆంజనేయస్వామి దేవస్థానం నుండి అయ్యప్పస్వామి విగ్రహం, కలశం, ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతం అయ్యప్పస్వామి నామస్మరణ, భక్తి గీతాల మధ్య భజనలతో, కోలాటాల ఆటల పాటలతో కొనసాగింది. ప్రత్యే కంగ అలంకరించిన వాహనంపై స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా అయ్యప్పస్వాములు ఊరేగించారు. ఆనంద్‌గిరి కొంపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయానికి స్వామి విగ్రహంతో పాటు నగలను తీసుకెళ్లారు. శనివారం అయ్యప్పస్వామి ఏకశిలా పదునెట్టాబడి మహా పడి పూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 10 గం.లకు 108 కలశాల తోటి అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించనున్నట్లు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ, డిసెంబర్ 08 ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన శాసనసభ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపు నుంచి గెలుపొంది విజయం సాధించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చెదురుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో కిష్టారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణయ్య, వెంకటయ్య, విష్ణు, నారయ్య, శ్రీనునాయక్, సైదులు,రమేష్, నర్సింహ్మా,కృష్ణమ్మ, కల్పన,అనిత, పార్వతమ్మ ఉన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఘన సన్మానం



అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, డిసెంబర్ 08 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్ముల రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేటను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## ఏబీవీపీ జిల్లా ప్రముఖ్‌గా సందు యాదగిరి ఎన్నిక



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 08 ప్రభాతవార్త:** ఢిల్లీలో ఈ నెల 7న ప్రారంభమైన అచల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభ ల్లో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిందని, అందులో భాంగానే నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన సందు యాదగిరి జిల్లా ప్రముఖ్‌గా ఎంపికైనట్లు విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందు యాదగిరి 1995 నుంచి విద్యార్థి పరిషత్‌లో కార్యకర్తగా పనిచేస్తున్నా రని, గతంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్‌గా, వసతి గృహాల ఇన్‌చార్జి గా,నాగర్‌కర్నూల్ బాగ్ ప్రముఖ్‌గా,ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లా విస్తార కగా, వనపర్తి జిల్లా వ్యవస్థ ప్రముఖ్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచే స్తూ విద్యారంగా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రముఖ్‌గా ఎన్నికైన సందు యాదగిరి మాట్లాడుతూ తనపైనమ్మకం ఉంచిజిల్లా ప్రముఖ్‌గా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వా నికి, విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్‌కు మరియు జిల్లా కార్యకర్తలకు కృత జ్ఞతలు తెలిపారు. నిరంతరం విద్యార్థులకు తోడుగా నిలుస్తూ జిల్లాలో ఏబీవీపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్8,ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన పలు ( బాలరాజు ) నూతన గృహప్రవేశ వేడుకకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామస్తులతో కూర్చుని కాసేపు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్,అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్,వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ,ముందరి తండాసర్పంచ్‌జయంతి,పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్,నాయకులు పుట్ట మోని నారాయణ,సుదర్శన్,గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**బిజినేపల్లి, డిసెంబరు 08 ప్రభాతవార్త:** పాలెం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో 8వతరగతి చదువుతున్న స్నేహిత,9వ తరగతి అజయ్ యాదవ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అభినందించారు. సర్పంచ్ లావణ్య నాగరాజు, ఉపసర్పంచ్ చికొండ్ర రాములు, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, సత్యనారాయణలను అభినందించారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బోయ నాగన్న మ్యారుమూర్తి నరసమ్మ మృతి చెందారు.ఇట్టి విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దహన సంస్కారాలకు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రఘుపతిరావు,పాండురావు వెంకటస్వామి,చీర్ల రాజు,గొల్ల కర్ణాంకర్,పెద్ద కోటయ్య,సురేష్ గౌడ్, కురుమయ్య,విజయ్ కుమార్,నరేందర్,వెంకటేష్,రాజు,నాగన్న శాంతన్న, అంజి, నరేష్,దాసు,కురుమూర్తి,శీను,కృష్ణలుపూలమాలవేసి నివాళులు అర్పించారు.

## నేడు దేవరకద్రలో అయ్యప్పస్వామి మహా పడిపూజ

**దేవరకద్ర, డిసెంబరు8 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఉదయం 10 గం.లకు ఈ పూజా కార్యక్రమం ప్రారంభం అవుతుంది.ఈ సందర్భంగాతెల్లవారుజామున 5 గం.లకు అయ్యప్పస్వామి శోభాయాత్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. కావున ఈ మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

## గోనెల రాధాకృష్ణకు సన్మానం



రాధాకృష్ణను సన్మానిస్తున్న పీఠాధిపతులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 08 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని గంగాపురం సమీపంలో మలయాళ స్వామి లక్ష్మినారాయణ ఆశ్రమంలో 19వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్ర వారం రోజు సంస్కార భారత సభ్యుడు గోనెల రాధాకృష్ణను సన్మా నించారు. ఆయన సంస్కృతిక ఆధ్యాత్మిక ధార్మిక భక్తి సామాజిక సాహిత్య రంగంలో ఎనలేని సేవలు అందించిన కళాభిమానులుగా కళాకారుడుగా కళా సేవకుడిగా సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తన సేవలో అందిస్తున్నందుకు రాధాకృష్ణను సన్మానించినట్లు తెలిపారు. ఈసందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీ పరమానందగిరి స్వామి పీఠాధిపతులు శ్రీ మల్యాల స్వామి లక్ష్మినారాయణ ఆశ్రమంలో స్వామిని చేతుల మీద పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ ఉమెతాల మహేశ్వర్ కిరణ్‌మై కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## షీటీమ్స్‌తో మహిళలు, బాలికలు, విద్యార్థినులకు భరోసా..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేయడం ద్వారా హెచ్‌టిటిపి://క్యూఆర్. టిఎస్‌పోలీస్. జిఓవి. ఇన్ లింక్ వస్తుంది. దీనిని క్లిక్ చేయగానే ఫిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్‌కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేదింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు ఫిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతేకాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్స్ వాట్సాప్ నంబర్ 8712670398లకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా..



ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


**మొదటి పేజీ తరువాయి భాగం..**

సమీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గ్రామాలలో నానా రకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో ఇకనుంచి నాణ్యమైన అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో వారంలో ఐదు రోజులు గుడ్‌మార్నింగ్ దేవరకద్ర పేరిట గ్రామాలను ఎంపిక చేసుకొని అధికారులతో కలిసి పర్యటిస్తామని తెలిపారు. కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లావాసి అయిన రేవంత్‌రెడ్డిని సీఎంగా ఎంపిక చేసి నియమించడంపై ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధి, రాహుల్ గాంధీలకు జిల్లా నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిసారిగా తన సొంత గ్రామానికి రావడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యేను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, అడ్డాకుల, మూసాపేట ఎంపిటిసిలు శంకుతల, సంతోషితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా వేసిన కంసాన్‌పల్లి.. చింతపల్లి బిటి రోడ్డుపై విచారణ జరపాలి

**చదునుగా వేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఉప్పునుంతల, డిసెంబరు08 ప్రభాతవార్త:** ఉప్పునుంతల వంగూరు మండలాల అనుసంధానంగా ఉన్న రోడ్డుపై మొక్కుబడిగా బిటిరోడ్డు వేశారు. గత పాలకుల ప్రోద్బలంతో రోడ్డు పనులు ప్రారంభించారు. సాధారణ ఎన్నికల సమయం కావడంతో రోడ్డు పనులు మొక్కుబడిగా, నాసిరకంగా పనులు చేపట్టారు. ఆ రోడ్డుపై వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిటి రోడ్డు సక్రమంగా లేదని చదువునుగా వేయకుండా సదరు కాంట్రాక్టర్ పనులు చేపట్టడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతల నుంచి గట్టుకాడిపల్లి, కంసాన్‌పల్లి మీదుగా వంగూరు మార్గంగుండా వేసిన రోడ్డుపై విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతకొన్ని నెలలుగా పనులు చేస్తున్నప్పటికి మొక్కుబడిగా పనులు కొనసాగుతున్నాయి. గతంలో కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన యువకులు ఆందోళన చేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ రోడ్డు గురించి ఆర్ అండ్‌బి డిఇ దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని, వెంటనే ఉన్నతాధికారులచే విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈమార్గం గుండా ఉన్న గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కంసాన్‌పల్లి చింతపల్లి బిటి రోడ్డు

# రైతులు నూతన పద్ధతులను పాటించాలి

● కెవికె శాస్త్రవేత మస్తానయ

**కొత్తకోట, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రైతులు నూతన పద్ధతులు పాటించి అధిక దిబడులు పొందాలని కెవికె శాస్త్రవేత్త మస్తానయ్య అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం రాయిని పెట్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఏసీ అగ్రికల్చర్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామాన్ని సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామాన్ని దత్తత తీసుకొని సాగు పంటల పై అధ్యయనం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులు కెవికె శాస్త్రవేత్త అడుసూరి మస్తానయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రంగులతో గ్రామ వనరుల పటాలను వేసిన తీరును చూసి విద్యార్థులను అభినందించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థులు గ్రామాలలో పనిచేసి రైతులకు మేలు కలిగించాలని కోరారు. విద్యార్థులకు రైతులకు వాళ్ళ దత్తత గ్రామ రైతులు వారు పండించిన పంటల గురించి వివరించారు. రైతులు కొత్త పద్ధతిలో పంటలను సాగుచేసుకునే విధానాలను వివరించారు. రైతులకు కావాల్సిన నీరు సమృద్ధిగా ఉందని అయితే పంటల మార్పిడి జరగాలని కోరారు. పంటలు ఎప్పుడు వేసిన పంటలే కాకుండా కొత్త పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యల వృక్షం, ప్రధాన స్థలాలు, ప్రధాన పంటల కమ్మ చిత్రం, గ్రామ స్థితిగతుల పటాలు వనరుల పటాలు రంగులతో విద్యార్థులు వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, బాలకిష్టి, శ్రీనివాసులు, తిరుపతయ్య, కెవికె సిబ్బంది నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ వనరులను రంగులతో అలంకరించిన విద్యార్థులు

# విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా చేయాలి

● జిల్లా జిసిడిఓ అధికారిణి సూర్య చైతన్య

**లింగాల, డిసెంబరు8 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా చేయాలని జిల్లా జిసిడిఓ అధికారిణి సూర్యచైతన్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి విద్యాలయంలో ప్యానెల్ టీం తాహెర్‌పాషా, శేఖర్ బృందం పరిశీలించారు. కార్యక్రమానికి జిల్లా జిసిడిఓ అధికారిణి సూర్యచైతన్య హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధి విద్యాలయానికి వెళ్లి పరిశీలించామని తెలిపారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తరగతి గదులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శారదను ఆదేశించారు. వంటగదులు, స్టోర్ రూమ్‌లను, డార్మెటరీ రూమ్, టాయిలెట్లను పాఠశాలలో పలు రకాల రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సక్రమంగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శారద, టీం సభ్యులు అరవింద్ ఆచారి, శ్రీనివాసులు, చాంప్లి, సునితమ్మ, శంకర్‌నాయక్, రాజు రాథోడ్, అశ్విని, కెజిబివి పద్మ, ప్రమీల, రజిత, ఉమాదేవి, రాధా, రేణుక, అర్చన, శిరీష, వసంత, లోకమ్మ పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న జిల్లా జిసిడిఓ అధికారిణి, ప్యానెల్ టీం బృందం

# సయ్యద్ హబీబుల్ హఖ్ ఖాద్రిదర్గాలో పూజలు

**బిజినపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** పాలెం గ్రామంలో సయ్యద్ హబీబుల్ హఖ్ ఖాద్రి దర్గా దగ్గర కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ శాసనసభకు ఎన్నికైన రాజేష్‌రెడ్డి ప్రజారంజక పరిపాలన కొనసాగించే విధంగా దీవెనలు ఇవ్వాలని ప్రార్థన చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం పట్ల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పరిపాలనలో మైనార్టీలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా రాజేష్‌రెడ్డి గెలుపుతో మొక్కులు చెల్లించడం జరిగిందని మైనార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నజీర్, జిల్లా సీనియర్ నాయకులు ముక్తార్, మండల మైనార్టీ జనరల్ సెక్రెటరీ జజర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రామచందర్, రామకృష్ణ, పాలెం ఉపసర్పంచ్ సి.రాములు, రామకృష్ణ, సొప్పరి రాములు, ఆర్మీ వెంకటయ్య, జయకృష్ణ, మైనార్టీ నాయకులు జాకీర్, మెహబూబ్ అలీ, అజీజ్, గఫార్ పాల్గొన్నారు.



## పొలం వద్దే చంపేశారు..

**- ఆలూరులో వ్యక్తి దారుణ హత్య - అక్రమ సంబంధమే కారణమా..?**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ రైతు శవమైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఆలూరు వద్ద చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఆలూరు గ్రామానికి చెందిన మల్లికార్జున్(35) గురువారం రాత్రి గ్రామంలోని తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. ఎంతకూ మల్లికార్జున్ ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన భార్య మంజుల శుక్రవారం ఉదయాన్నే పొలం వద్దకు వెళ్లింది. పొలం పక్కనే ధాన్యపు రాశుల వద్ద పెద్ద పెద్ద గాయాలతో విగత జీవిగా పడిఉండడాన్ని గమనించి బోరున విలపించింది. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు తన సిబ్బందితో ఆలూరు గ్రామానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మల్లి కార్జున్ మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే క్లూస్ టీంను పిలిపించి ఆధారాల కోసం అన్వేషించారు. అందరితో కలిసి ఉండే మల్లికార్జున్‌ను చంపాల్సిన అవసరం ఎవరికి ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే అక్రమ సంబంధం విషయమై ఏమైనాఉందా అనే కోణంలో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మల్లికార్జున్ హత్యఉదంతం గ్రామంలో కలకలం రేపింది. ఒక్కసారిగా ఆలురు ప్రజలతోపాటుచుట్టు పక్కల గ్రామస్తులు భయ భ్రాంతులకు గురయ్యారు. విచారణ చేపట్టి నిందితులకు శిక్షపడేలా చూస్తామని సీఐ తెలిపారు.

## రక్తదానం ప్రాణదానం..

**- హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగుల రక్తదానం**



రక్తదానం ప్రారంభిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్8, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ క్లస్టర్ అధికారి ఎన్ఎస్ కే త్రివిక్రమ్, బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, ఎస్‌వీఎస్ దవాఖాన సూపరింటిండెంట్ శ్రీనాథ్ సమక్షంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఒక్కసారైనా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటారని లయన్ నటరాజ్ తెలిపారు. తలసేమియా బాధితులను ఆదుకోవడానికి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన 72మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు రజనీకాంత్, అశ్విని, శివకుమార్ పాల్గొన్నారు.

## ఇది అసలైన ప్రజాస్వామ్యం

● సామన్యుడు సైతం సీఎంకు తన సమస్య చెప్పకోవచ్చు..

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్8, ప్రభాతవార్త:** ఇది అసలైన ప్రజాస్వామ్యమని నేటి ప్రజదర్బార్ చరిత్రలో నిలిచిపోతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాదర్బార్‌లో తొలిరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఒక సామన్యుడు సైతం నేరుగా ముఖ్యమంత్రికి తన సమస్యను చెప్పుకొనే అవకాశం దక్కిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజాదర్బార్‌ను సిస్టమేటిక్‌గా నిర్వహించేలా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. మొన్నటి వరకు కేవలం కొంతమంది వ్యాపారులకు మాత్రమే లోపలికి ఎంట్రీ ఉండేదన్నారు. ప్రజాదర్బార్ చరిత్రలో ఒక మైలురాయిలా మిగిలిపోతుందన్నారు. ప్రజలు ఇదే కోరుకున్నారని, దొరలపాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు. రాష్ట్ర సచివాలయంలోకి సామాన్యుడు సైతం రావొచ్చని కంచెలను తొలగించామన్నారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని, సామాన్యుడి సమస్యలు సైతం ప్రజాదర్బార్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15యేండ్లు ఉంటుందని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఇష్టారీతిగా మాట్లాడడం సరికాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందని, ఆరు గ్యారంటీలు అమలు చేయలేరంటూ మాట్లాడడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తొలిరోజు ప్రజాదర్బార్‌లో కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలిరోజు ప్రజాదర్బార్ నిర్వహించడం హర్షనీయమని, ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పాలమూరు బిడ్డ సీఎంగా ప్రజదర్బార్‌లో కూర్చోవడం గర్వకారమని తెలిపారు. పాలమూరు జిల్లాను నెంబర్ వన్‌గా నిలిపేందుకు సామాన్యులకు పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరంగా తన శక్తిమేరకు కృషి చేస్తానని యెన్నం పేర్కొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం

# అయోధ్య నుంచి రామేశ్వరం వరకు పాదయాత్ర

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు08 ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నుంచి తమిళనాడులోని రామేశ్వరం వరకు పాదయాత్ర చేపట్టిన వ్యక్తికి మక్తల్ పట్టణంలో ఘనస్వాగతం పలికారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 26 ఏళ్ల సంజయ్ రామమందిరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అయోధ్య నుంచి రామేశ్వరం వరకు 3 నెలలక్రితం పాదయాత్ర ప్రారంభించారు. మక్తల్ పట్టణానికి శుక్రవారం చేరుకోవడంతో స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాగతంపలికారు. అనంతరం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని కోరారు. అర్చకులు ప్రాణేశచారి, అరవిందాచారి, హిందూ సంఘ నేతలు భీంరెడ్డి, వాకిటి రమేష్, మంజు నాథ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేత మనోజ్



**కోయిల్‌కొండ, డిసెంబరు 08 ప్రభాత వార్త:** మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండల కేంద్రానికి చెందిన జి. మనోజ్‌కుమార్ శుక్రవారం నారాయణపేట నూతన ఎమ్మెల్యే పర్ణికరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని నూతన ఎమ్మెల్యేను కలిసిన జి.మనోజ్ కుమార్ వెల్లడించారు. కోయిల్‌కొండ మండలం త్వరితగతిన అభివృద్ధి చెందాలని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగదేవతా విగ్రహ ప్రతిష్టాపన



నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

**మక్తల్, డిసెంబరు8 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అర్చకులు తిప్పయ్యస్వామి దంపతుల చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. హోమం, పూర్ణాహుతి, విగ్రహానికి అభిషేకం, మంగళహారతి ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సుజాత టీచర్, భవాని, మల్లప్ప, భువన తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పుష్పయాగం





పుష్పయాగం కార్యక్రమానికి స్వామి అమ్మవార్లను తీసుకొస్తున్న దృశ్యం

**బిజినపల్లి, డిసెంబరు8 ప్రభాతవార్త:** వట్టెంశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి, గోదా సమేత స్వామి పుష్పయాగం కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే పుష్పయాగ కార్యక్రమానికి కూచుకుళ్ల మనోహర్‌రెడ్డి వసుంధర దంపతుల ఆధ్వర్యంలో ప్రకృతి వైపరిత్యాల నివారణ తెలంగాణరాష్ట్రం సుభిక్షంగా సిరి సంపదలతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అనంత నరసింహారెడ్డి, వాస ఈశ్వరయ్య, సందడి ప్రతాప్‌రెడ్డి, కొర్త చంద్రారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పురస్కారాలకు దరఖాస్తులు

**గద్వాల ప్రతినిధి డిసెంబర్8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి రాష్ట్రస్థాయిలో దివ్యాంగ అవార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ముషాహిదా బేగం తెలిపారు. ఉత్తమ ఉద్యోగులు , స్వయం ఉపాధి ఉద్యోగులు, వ్యక్తిగత సామాజిక సేవకులు, ఒకటి చొప్పున దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ వెబ్‌సైట్‌లో ఈ నెల 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## బాలుడి కుటుంబసభ్యులను పరామర్శించిన జెడ్పిచైర్‌పర్సన్



**గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలో నిన్న జరిగిన సంఘటనలో చిన్నబాలుడు మృతి చెందిన విషయం తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పిచైర్ పర్సన్ సరిత వెంటనే వాళ్ల ఇంటికి వెళ్లి ఆ బాలుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8 ప్రభాతవార్త:** విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రతిభ కనబర్చిన యాదవ సామాజిక వర్గ విద్యార్థులకు/అభ్యర్థులకు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలతో సన్మానించుటకు నిర్ణయించినట్లు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణయాదవ్, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పదవ తరగతిలో జిల్లా టాపర్స్, ఇంటర్మీడియట్‌లో జిల్లా టాపర్స్, నీట్, ఐఐటి, ఎంసెట్‌లో బెస్ట్ ర్యాంకర్స్, సివిల్స్, గ్రూప్‌వన్, గ్రూప్ టూ ఇతర పోటీ పరీక్షలలోఉద్యోగాలు సాధించిన వారు ప్రత్యేకమైన పదవులు పొందిన వారికి ఈనెల చివరివారంలో జరిగే కార్యక్రమంలో సన్మానించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు/అభ్యర్థులు ఈ కింది ఫోన్ నంబర్లను సంప్రదించి సమాచారాన్ని ఇవ్వవలసిందిగా తెలియజేశారు. పూర్తి వివరాలకు బత్తుల మల్లేష్ యాదవ్ సెల్.9985880205, శ్రీశైలంయాదవ్ సెల్.9492814871, అంజన్న యాదవ్ సెల్.7382824474 నంబర్లను సంప్రదించాలని కోరారు.

